సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

TS-20-0147370

# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

TELANAGANA సంపుటి 7 సంచిక 203

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

బుధవారం | 31 డిసెంబర్ | 2025 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA




## 60 రూపాయలతో హైదరాబాద్ వచ్చాడు


## పది కోట్ల రూపాయలకు పైగా

# పనులు చేయించాడు



చేతిలో కేవలం 60 రూపాయలతో హైదరాబాద్కు వచ్చిన ఒక సాధారణ యువకుడు.. ఈరోజు నగరంలోని మూడు డివిజన్లలో పదికోట్ల రూపాయలకు పైగా విలువైన పనులు ప్రభుత్వంతో చేయించాడు. ప్రజల నోట్లో నాలుకగా మారాడు. అవసరం వస్తే ఆదుకునే ఆపన్నహస్తం అయ్యాడు. కాలనీలో రోడ్లు బాగాలేకున్నా, స్ట్రీట్ లైట్లు వెలగకపోయినా, డ్రైనేజీ పొంగి పొర్లుతున్నా.. చివరకు ఆ ఏరియాలోని స్కూల్ లో ఏదైనా సదుపాయం కావాలన్నా, చివరికి తమ ఇంట్లో ఎవరికి ఏరకమైన సర్టిఫికెట్ అవసరం ఉందన్నా... అక్కడి వాళ్లందరికీ గుర్తొచ్చేది ఒకే పేరు.. ఆయనే సంజీవరెడ్డి. ఇదేదో సినిమా స్టోరీనో, నవలల్లో కథా నాయకుడి పాత్రనో కాదు. హైదరాబాద్లో ఒక ప్రాంతంవాళ్లు చూసిన, చూస్తున్న రియల్ లీడర్ ప్రస్థానం ఇది. ఈ క్రమంలో ఆయనకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి కొందరు ఓర్వలేక బెదిరింపులకు పాల్పడినా, రాజకీయాలు నీకెందుకని గదమాయించినా... తనను తొక్కిపెట్టాలని చూసిన వాళ్ల ముందే తొడగొట్టి సవాల్ చేసిన సాహసికుడు ఆయన. తన జీవిత ప్రస్థానంలో స్వయంగా ఇలాంటి ఇమేజ్ సంపాదించుకున్న అరుదైన నేత.

ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఎఎఞ)



- తొక్కిపెట్టాలని చూసిన వాళ్లముందే
- తొడగొట్టి సవాల్ చేసి నిలిచిన సాహసికుడు
- సంజీవరెడ్డి ఈకాలం అరుదైన నాయకుడు
- క్లీనర్ నుంచి డ్రైవర్గా...డ్రైవర్ నుంచి ఓనర్గా
- కార్పొరేటర్గా గెలుపే తన ఏకైక ఆశయం
- సమాజ సేవే తన ఉద్యోగం
- 200 మందికి పైగా సీఎం రిలీఫ్ ఫండ్ సాయం
- వందల మందికి వైద్య చికిత్సలకూ ఆపన్నహస్తం
- సంజీవరెడ్డి అంటే ఒక ఆత్మీయత

ఎన్నికల్లో కార్పొరేటర్గా పోటీ చేయడానికి సిద్ధమవుతున్న సామాజిక నాయకుడిగా ఎదిగాడు. క్లీనర్ నుంచి డ్రైవర్గా, డ్రైవర్ నుంచి కొన్ని వాహనాలకు యజమానిగా, అంచెలంచెలుగా ఎదిగిన ఆదర్శ రాజకీయ ప్రస్థానం ఆయనది. ప్రజాసేవ ఒక్కటే తన ముందున్న లక్ష్యం అని చెబుతారు సంజీవ రెడ్డి. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కార్పొరేటర్గా విజయం సాధించాలన్నదే తన ఏకైక ఆశయం అని అంటున్నారు. ఏదో తన మనసులో మెదిలిన మాటనో, తాను కల గన్న విషయాన్నో ఆయన ఇలా చెప్పడం లేదు. దాదాపు మూడున్నర దశాబ్దాలుగా తాను ఆ ప్రాంతంలో చేస్తున్న సామాజిక కార్యక్రమాలు, ప్రజా సేవ, కరోనా కాలంలో సాగించిన సాహస యాత్ర, ఏ అవసరం ఉన్నా ప్రజలకోసం ఎందాకైనా వెళ్లే ధైర్యం ఉన్న నాయకుడు ఈ కాలంలో సంజీవ రెడ్డి కాకుండా ఇంకెవరూ లేరంటారు ఆ ప్రాంతంలోని ప్రజలు. అలాంటి బస్తీవాసులే తన కుటుంబం అని చెబుతారు సంజీవరెడ్డి. సమాజ సేవే తన ఉద్యోగంగా మార్చుకున్నారు. ఇప్పటిదాకా 200 మందికి పైగా వైద్య ఖర్చుల కోసం

స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ సాయం అందించారు. ఇవే కాకుండా... వందల మందికి వైద్య చికిత్సలకూ ప్రైవేటు ఆసుపత్రుల్లో తనవంతు సాయం చేస్తూ ఆపన్నహస్తం అందిస్తున్నారు. అంతే కాదు.. ప్రజలను ఇబ్బందులు పెట్టే, పీడించే ప్రభుత్వ ఉద్యోగులైన లంచగొండులను ట్రాన్స్ఫర్ చేయించిన సింహస్వప్నం ఆయన.



# అంచెలంచెలుగా ఎదిగిన ఆదర్శ రాజకీయ ప్రస్థానం



కాలనీల్లో ఏ సర్టిఫికెట్ కావాలన్నా సంజీవరెడ్డి చాలన్న ధైర్యం అక్కడి ప్రజల్లో కనిపిస్తుంది. రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్లు ఇలా.. ఏది అవసరం ఉన్నా.. వాటిని సాధించడంలో ఆయన పోరాటం ఆయనకు ఆయనే సాటి. ఇక, తాను నివసించే డివిజన్లోని పాఠశాలలకూ తరచూ ఆర్థిక సాయం చేస్తుంటారు సంజీవరెడ్డి. ప్రజలకు సేవ చేసే పోలీస్ స్టేషన్లలోనూ తనవంతు సహాయం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ప్రతి సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలతో తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని కనుమరుగు కాకుండా కాపాడుతున్నారు. అలాగే, కరోనా సమయంలో నిత్యం ప్రజలకు అవసరమైన సరుకులు, డబ్బులు సాయం చేశారు. ఇలా.. సంజీవ రెడ్డి అంటేనే ఒక భరోసా, సంజీవరెడ్డి అంటేనే ఒక ఆత్మీయత, సంజీవరెడ్డి అంటేనే ఇలా ఉండాలి నాయకుడంటే.. అని స్థానికులు చెప్పుకుంటున్నారు. రాజకీయంగా చూస్తే.. తొలి నుంచీ సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. ఏం జరిగినా, ఎన్ని పరిణామాలు ఎదురైనా, ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా తన కండువా మాత్రం మార్చలేదు. చివరకు ఎమ్మెల్యేలు, ప్రజా



మలిచింది. కోట్ల రూపాయల ప్రభుత్వ పనులకు ఆయనను వారధిగా మార్చింది. మొత్తానికి కొన్ని కాలనీలు, బస్తీల అభివృద్ధికి సంజీవరెడ్డిని ప్రతినిధిగా నిలబెట్టింది. హైదరాబాద్ లో అడుగు పెట్టిన మొదట్లో క్లీనర్గా తన జీవితం మొదలు పెట్టిన సంజీవ రెడ్డి.. క్రమంగా చిన్న వాహనాలు, గూడ్స్ వెహికల్స్, టూరిస్ట్ బస్ డ్రైవర్ గా ఎదిగారు. ఆసమయంలో కొన్ని స్కూల్స్ లలో కూడా డ్రైవర్గా పని చేస్తూ జీవితం

నివాసం. అఫ్జల్ గంజ్లో ఉండేవారు. అక్కడి నుంచి చింతల్, షాపూర్నగర్. శ్రీరామనగర్. తర్వాత ద్వారక నగర్ ఇలా తనకు ఆ కాలనీలే సొంత కుటుంబాలయ్యాయి. ఆ కాలనీ వాసులే తన

రింపులకు పాల్పడ్డారు. 'నీకెందుకురా భాయ్...కారు కొన్నావ్ ఇల్లు కట్టుకున్నావ్ చాలదా నీకు రాజకీయం అవసరమా?అని బెదిరించిన సందర్భాలూ ఉన్నాయని సంజీవరెడ్డి గుర్తు చేసుకుంటారు. కానీ, ఆయన బెదిరింపులకు తగ్గలేదు.. వాళ్ల ముందే ఎదురు నిలిచి సొంతంగా నాయకుడిగా ఎదిగాడు.

రాజకీయాల్లో సాధారణంగా అవకాశం కోసం పార్టీ మారడం అనేది ఒక పెద్ద ట్రెండ్.అది చిన్నస్థాయి లీడర్ నుంచి ప్రజా ప్రతినిధులదీ అదే దారి. కానీ, కానీ సంజీవ రెడ్డి సిద్ధాంతం మాత్రం సచ్చినా బతికినా కాంగ్రెస్ పార్టీ. అవును.. ప్రజా ప్రతినిధులు, పెద్ద నాయకులు తాము పార్టీ మారాం కాబట్టి నువ్వు కూడా మాతోపాటే రావాలని ఒత్తిడి చేసినా, ప్రలోభాలకు గురి చేసినా.. నేను పార్టీ మారనన్నా రానన్నా సచ్చినా బతికినా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా. అని కరాఖండిగా చెప్పాడు సంజీవరెడ్డి. అలా చెప్తే





ప్రతినిధులుపార్టీ మారినా, బతిమిలాడి మరీ వాళ్లను తిరిగి సొంత గూటికి రప్పించిన ఘనత కూడా సంజీవరెడ్డికే సొంతం. ఆ నిబద్ధతే ఆయనకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానంలో కూడా తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించి పెట్టింది.

ఏ నగరమైనా ఎవరి ఎదుగుదల అయినా ఒక చిన్న మలుపుతో మొదలవుతుంది. కొందరిది డిగ్రీతో మొదలవుతుంది. కొందరిది ఉద్యోగంతో మొదలవుతుంది. కానీ, సంజీవ రెడ్డి కథ కేవలం 60 రూపాయలతో మొదలైంది. ఎస్సెస్సీ పూర్తి కాగానే.. అమ్మ ఇచ్చిన 10 రూపాయలు, నాయనమ్మ ఇచ్చిన 50 రూపాయలు. మొత్తం 60రూపాయలు. అదే తన జీవితానికి పెట్టుబడి. అదే తన భరోసా. ఆ ప్రయాణం ఇప్పుడు వేలాది మందికి ఆయనను నాయకుడిగా

సాగించారు. కష్టపడి సంపాదించిన డబ్బుతో చిన్న చిన్న వాహనాలు కొనుగోలు చేసి, హైటెక్ సిటీ ప్రాంతంలో పెట్టి ఉపాధి మార్గాలు పెంచుకున్నారు. సాధారణంగా ఇక్కడితో చాలామంది ఆగిపోతారు. ఇదే తమ జీవితం అని ఫిక్స్ అవుతారు. కానీ, సంజీవ రెడ్డి అలా ఆగలేదు. ఎందుకంటే ఆయనకు ఒక విజన్ ఉంది. అది డబ్బు కాదు. అది పదవి కాదు. కేవలం తన పేరు.. ప్రజల్లో ఉండాలి. ప్రజల పనులు చేయాలి. నిరుపేదల సమస్యలు పరిష్కరించాలి. అలా.. అలా.. తనదైన ముద్రను ఫిక్స్ చేసుకున్నారు సంజీవరెడ్డి.

బస్తీ అంటే నా కుటుంబం అంటారు సంజీవరెడ్డి. హైదరాబాద్ లో అడుగు పెట్టిన మొదట్లో పాతబస్తీలో

సోదరులు, సోదరీమణులు అయ్యారు. డ్రైవర్గా, వాహనాల ఓనర్గా కష్టపడి సంపాదించిన డబ్బులతో 40వేల రూపాయలకు శ్రీరామనగర్లో చిన్నగా ఒక ప్లాట్ కొనుక్కొని ఇల్లు కట్టుకున్నారు సంజీవ్ రెడ్డి. అప్పటినుంచి ఆయన జీవితం ప్రజల మధ్యే గడుస్తోంది. ఉదయం లేస్తే కాలనీల్లోనే ఆయన రోజు గడుస్తుంది. అవసరం ఉన్న వాళ్లకు మున్సిపల్ ఆఫీసులు. ఎంఆర్ఓ. పోలీస్ స్టేషన్. కాలనీలు. డ్రైనేజ్ సమస్యలు. లైట్లు. స్తంభాలు. రోడ్లు.. ఇలా రోజంతా ప్రజల మధ్యే, ప్రభుత్వ కార్యాలయాల చుట్టే ఆయన పయనం సాగుతోంది.

ఈ క్రమంలో సహజంగానే సంజీవరెడ్డికి ఒత్తిళ్లు, బెదిరింపులు, అడ్డంకులు ఎదురయ్యాయి. తాను ఇంతగా ప్రజల్లోకి వెళ్తున్నా.. ప్రజలకు సేవ చేస్తున్నా.. అప్పటికే చిన్నపాటి నాయకులుగా ఉన్నవాళ్లు ఈయననుచూసి ఓర్వలేదు. కనీసం ఒక చిన్న పోస్ట్ ఇవ్వలేదు. ఒక రేషన్ షాప్ ఇవ్వలేదు. వార్డ్ మెంబర్ కానీయలేదు. ఆయనను ఎదగనీయలేదు. పైగా బెది

వినడం లేదని.. తన ఇంటి ముందు ఫ్లెక్సీలో సంజీవరెడ్డి ఫోటోకు వైఎస్ఆర్ సీపీ కండువా వేసి మరీ ప్రదర్శించారు. పోస్టర్లు అంటించారు. అయినా ఆయన పార్టీ మారలేదు. ఇది ఆయనకు మంచి ఇమేజ్ ఇచ్చింది. మాటమీద నిలబడేవ్యక్తి అనే విషయం ప్రజలకు సూటిగా అర్థమైంది. 'కండువా కోసం కాదు.. ప్రజల కోసం, మాట కోసం నిలబడతాడు..' అని స్థానికులకు తెలిసి పోయింది.







రాజకీయ నాయకులు, నాయకత్వం అంటే కేవలం ర్యాలీలు, మైక్లు, ఫ్లెక్సీలు అనేదే ఈతరం వాళ్లలో బలపడి పోయిన ముద్ర కానీ.. బస్తీల్లో అసలు నాయకత్వం అంటే ఏంటో చేసి చూపించాడు, నిరూపించాడు సంజీవరెడ్డి. పేపర్ పని, ఆఫీస్ పని, ఏదైనా సర్టిఫికెట్కు దరఖాస్తు చేసే పని. ఎవరిదైనా పెద్దవాళ్లవి, గెజిటెడ్ సంతకం పని.. ఇలా ప్రజలకు ఏ అవసరం ఉన్నా.. నేనున్నా అన్నాడుసంజీవ రెడ్డి. బర్త్ సర్టిఫికెట్లు, డెత్ సర్టిఫికెట్లు, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులో మార్పులు, పింఛన్ పనులు, ఇంటి నంబర్లు ఇప్పించడం, కరెంట్ మీటర్లు ఇప్పించడం వంటివి ఏ పని ఉన్నా సంజీవరెడ్డి అన్న చూసుకుంటాడులే అన్న ధైర్యం అక్కడివాళ్లను ఎవరిని అడిగినా చెప్తారు. ఇన్ని పనులు చేసినా.. చేయించినా.. ఎవ్వరి దగ్గర రూపాయి తీసుకోకుండా. పూర్తి చేయడమంటే మాటలు కాదు.. ఆ పనికి ఎంత ఖర్చు అయితే అంతే తీసుకొని పనిచేయిస్తాడు. తను సొంతంగా రూపాయి కూడా తీసుకోడు. అంతేకాదు.. నిరుపేదలైతే.. ఆఫీసుల్లో సిబ్బందినే బతిమిలాడి ఇచ్చే డబ్బులు తక్కువ చేయించి ఇప్పిస్తాడు. వాళ్లకు వాస్తవంగా ఆఫీసుల్లో అయ్యే ఖర్చు కూడా తగ్గించి, వాళ్లకు డబ్బులు సేవ్ చేస్తాడు. ఇదీ సంజీవరెడ్డిలో ఉన్న నిబద్ధత.

కరోనా టైంలో చాలామంది సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. కొందరు వీడియోలు చేసారు.కొందరు భయంతో ఇంట్లోనే కూర్చున్నారు.కానీ సంజీవ రెడ్డి మాత్రం ఫీల్డ్‌లో ఉన్నారు.కరోనా సమయంలో ఐదు క్వింటాళ్ల బియ్యం మా ఇంట్లో మా ఫ్యామిలీ వండితే.. నా కారులో పెట్టుకొని తిరిగి నిరుపేదలకు సేవ చేసినా. అని చెబుతారు సంజీవ రెడ్డి. అంతేకాదు.. సాగర్ హోటల్, చిత్తారమ్మ గుడి దగ్గర, పోలీస్ పికెటింగ్ సెంటర్ల దగ్గర 15 మంది చొప్పున తానే ఏర్పాటు చేసి వాళ్లకు రోజు 200 రూపాయలు తన జేబు లోంచి ఇచ్చి సహకారం చేశారు సంజీవరెడ్డి. పోలీసులు కూడా సంజీవరెడ్డి చేస్తున్న సర్వీసు నచ్చి అభినందించారు. పోలీసు జాకెట్లు ఇచ్చారు. కరోనా సమయంలో నైట్ పూట తిరిగితే తమకు ఇబ్బంది అవుతోందని ప్రత్యేకంగా పాసులు కూడా ఇచ్చారు. ఇవన్నీ ఆ బస్తీల్లో మరువలేని విషయాలుగా చెప్పుకుంటారు.



# సంజీవ రెడ్డి అంటే ఒక భరోసా

## బస్తీవాసులే తన కుటుంబం








### ప్రజాసేవ ఒక్కటే తన ముందున్న లక్ష్యం

మరోవైపు.. ఆపదలో ఉన్న వాళ్లకు, ఆస్పత్రుల్లో జాయిన అయిన వాళ్లకు నేనున్నా అంటూ అండగా నిలుస్తున్నారు సంజీవ రెడ్డి. ప్రైవేటు ఆసుపత్రులు అయితే వాళ్లతో మాట్లాడి బిల్లులు తగ్గించడం, అవకాశం ఉంటే సీఎం రిలీఫ్ ఫండ్ లో డబ్బులు ఇప్పించండి. ఎల్వోసీలు ఇప్పించడం, ఈఎస్ఐకి అర్హులైన వాళ్లకు దగ్గరుండి వైద్య చికిత్సలు చేయించడం వంటివి కూడా సంజీవరెడ్డి చేస్తున్న సేవల్లో భాగం. ఇప్పటి వరకు 200 మందికి పైగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం చేయించారు. ప్రైవేట్ హాస్పిటల్లో బిల్లులు భారీగా తగ్గించేలా డాక్టర్లను ఒప్పిస్తారు. తన కాలనీ వాసుల కోసం నిలబడతారు. అంతేకాదు.. వాళ్ల దగ్గర డబ్బులు లేకుంటే తన దగ్గర ఉన్నంత సాయం చేసి వాళ్ల బిల్లులు స్వయంగా కడతారు. అలా.. ఇప్పటివరకు కనీసం 40 నుంచి 50 మందికి మెడికల్ బిల్లుల్లో సహాయం చేశారు సంజీవరెడ్డి. బయట 12వేలు ఖర్చయ్యే వైద్య పరీక్షలను ఈఎస్ఐలో ఫ్రీగా చేయించడం, అక్కడ అవకాశం లేకుంటే.. బయట ప్రైవేటుగా వీలైతే ఫ్రీగా, లేదంటే వెయ్యి, రెండు వేలకే చేయించడం వంటివి ఆయనకు



నిత్యకృత్యం అని చెప్పొచ్చు. మందులు, అద్దాలు, బెల్టు ఇలా అనేక చిన్న పెద్ద సహాయాలు చేశారు, చేస్తూనే ఉన్నారు. ఈ సర్వీసుల ద్వారా స్థానికులు.. తమకు ఒకరు ఉన్నారు అండగా అనుకునేలా భరోసా ఇస్తున్నారు సంజీవరెడ్డి.

ఇక, సంజీవరెడ్డి ప్రజాసేవలో భాగంగా తాను అనుసరించే పద్దతి ఆదర్శనీయంగా కనిపిస్తుంది. ఒక పద్ధతి ప్రకారం సమస్య పరిష్కారమవుతుంది. ముందుగా సమస్యను గుర్తిస్తారు. సంబంధిత ఆఫీసుకు లెటర్ పెడతారు. ఆ పనయ్యే దాకా ఆఫీస్ చుట్టూ తిరగడం, అధికారిని కలవడం ఇదే ఆయన పని. ఆ పనులు శాంక్షన్ అయ్యేలా ఒత్తిడి తేవడం, ఆ పని మొదలయ్యే దాకా వదలకుండా ఫాలోఅప్ చేయడం సంజీవరెడ్డి



ప్యాటర్న్. వీటికి కొన్ని ఉదాహరణలు చూస్తే... ద్వారక నగర్లో అండర్గ్రౌండ్ డ్రైనేజ్, దాదాపు రెండు కోట్ల రూపాయలతో శాంక్షన్ చేయించిన ఓపెన్ నాలా, రోడ్ల ప్యాచ్ వర్క్, స్ట్రీట్ లైట్లు, సెంట్రల్ లైట్లు, మొన్ననే సెంట్రల్ లైటింగ్ పెట్టించారు. ద్వారక నగర్ అంటే ఇప్పుడు చం



చం అంటుంది అని ఆయన గర్వంగా చెప్తారు. శ్రీరాంనగర్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 16 రోడ్లు శాంక్షన్ చేయించారు సంజీవరెడ్డి. మొత్తం 1 కోటి 11 లక్షల రూపాయలు శాంక్షన్ అయినై.. ఇప్పుడు టెండర్ స్టేజ్లో ఉంది.

'చంద్రగిరి నగర్ లో డ్రైనేజ్ పొంగి మోకాళ్లలోతు నీళ్లు కాలనీలో ముంచెత్తితే.. అప్పుడు కమిషనర్గా ఉన్న మమత మేడం దగ్గరికి వెళ్లి.. ప్రజావాణిల బల్లగుద్ది ప్రశ్నించిన.. మీ ఇంటి చుట్టూ కూడా ఇలాగే డ్రైనేజీ పొంగితే మీరు ఇలాగే వదిలేస్తారా మేడం అని ప్రశ్నించిన. 40 ఇళ్లు సఫర్ అయితండ్రు. ఆవాసనతో ఉండలేక పోతున్నారుమేడం అని అంటే.. ఇమ్మిడియేట్ గా 9లక్షల 50వేలు సాంక్షన్ చేయించింది మేడం..'అని పదిహేనేళ్ల కిందటి విషయాన్ని గర్వంగా గుర్తు చేసుకున్నారు సంజీవరెడ్డి. ఇలాంటి పరిణామాలు చూస్తే.. కాలనీలో ఏ టు జెడ్ ఏ సమస్య ఉన్నా సంజీవరెడ్డి అన్న ఉన్నాడుగా అనే భరోసా వస్తుంది. అది ఇప్పుడు అక్కడ కనిపిస్తుంది.









ఇప్పటిదాకా తాను ఉండే ఒక్క డివిజన్ లోనే పదికోట్ల రూపాయల వర్క్సు చేయించారు సంజీవరెడ్డి. టీఆర్ఎస్ హయంలో 2 కోట్ల రూపాయల విలువైన వర్క్ లు చేయించారు. ఇప్పుడు కాంగ్రెస్ హయంలో 8 నుంచి 10 కోట్ల వరకు వర్క్సు చేయించారు. జోనల్ కమిషనర్, ప్రజావాణి అధికారులు, వాటర్ వరక్స్ జీఎం, ఇలా చాలా మంది అధికారులతో నేరుగా పరిచయం ఉన్న నాయకుడు సంజీవరెడ్డి. ఏదైనా పని కావాలంటే లెటర్ తెచ్చుకోవడంలో, ఎమ్మెల్యేది గానీ, అవసరమైతే మంత్రిది అయినా సంతకం చేయించి తెప్పించడంలో, అధికారుల వెంట పడి పనిని పరుగెత్తించ డంలో సంజీవరెడ్డి దిట్టగా చెప్పుకోవచ్చు. విపక్షంలో ఉన్నప్పటికీ టీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద్.. తనకు ఎంతగానో సహకరించారని సంజీవరెడ్డి చెబుతుంటారు. ఏ పని కావాలన్నా.. తనను చూడగానే ముందుగా పిలిచి ఏది అడిగినా చేసేవారని గుర్తు చేసుకున్నారు. ఎందుకంటే నేను వెళ్లానంటే ప్రజల సమస్యల కోసమే వెళ్తానని ఆయనకు తెలుసంటారు. వ్యక్తిగతంగా తన అవసరాల కోసం ఎవరి దగ్గరికీ వెళ్లబోనంటారు. ఇక, శ్రీశైలం అన్న తనకు మొదటినుంచీ అండగా నిలిచిన దేవుడని చెబుతారు. అన్న వేరే పార్టీలకు వెళ్లినా.. కాళ్లుమొక్కుతా అని బతిమిలాడి మరీ పార్టీలోకి రప్పించానని, ఆయనేకాదు.. పార్టీ నుంచి బయటకు వెళ్లిన నాయకులందరినీ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రప్పించడానికి నా ప్రయత్నమే కారణమని చెబుతున్నారు ,




కేవలం ప్రజా సేవ మాత్రమే కాదు.. లంచగొండుల భరతం పడతారు సంజీవరెడ్డి.. కాలనీలో ఒకరు రేకుల షెడ్ వేసుకుంటే టౌన్ ప్లానింగ్లో పనిచేసే ఉద్యోగి రెండు లక్షల రూపాయలు లంచం అడిగాడట. ఇది తెలిసి వదిలెయ్ తమ్మీ అని సంజీవరెడ్డి చెప్పినా వినలేదట. 50వేలు ఇస్తారట తీసుకోమని చెప్తే.. లక్ష రూపాయలు అయితేనే తీసుకుంటానన్నాడట. అంతే.. జోనల్ కమిషనర్ దగ్గరికి వెళ్లి ఆ ఉద్యోగిని ట్రాన్స్ఫర్ చేయించారు సంజీవరెడ్డి.

తాను 24 గంటలు సోషల్ సర్వీసులోనే జీవిస్తారు సంజీవరెడ్డి.. రోజూ వందల ఫోన్ కాల్స్ వస్తాయి. ఎవరికి అవసరం వచ్చినా కాదనరు. అలా.. తన ఫోన్ బ్యాటరీ పర్సెంటేజీ 100 శాతం కాదు.. రోజుకు 200 శాతం అని చెప్తారు. అంటే.. రోజూ తన ఫోన్ రెండు సార్లు ఫుల్ చార్జీ పెట్టుకోవాల్సి వస్తుందని అంటారు. 24 గంటలూ తన ఫోన్ ఆన్ లో ఉంటుందని, అర్ధరాత్రి ఒంటిగంటకు కాల్ వచ్చినా రెస్పాండ్ అవుతానని చెప్పారు. రాత్రి 3:30కి తిరుపతి వెళ్లిన తమ వాళ్లు ఫోన్ చేస్తే అక్కడ కూడా రూములు ఇప్పించారట.






# ఎన్ని ఒత్తిళ్లు వచ్చిన
# కండువా మార్చని నిబద్ధత




- లంచగొండులను ట్రాన్సఫర్ చేయించిన సింహస్వప్నం
- ఏ సర్టిఫికెట్ కావాలన్నా సంజీవరెడ్డి చాలన్న ధైర్యం
- రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్ల సాధనలో ఆయన పోరాటం
- డివిజన్లోని పాఠశాలలకూ తరచూ ఆర్థిక సాయం
- పోలీస్ స్టేషన్లలోనూ తనవంతు సహాయం
- బతుకమ్మ ఉత్సవాలతో సాంస్కృతిక వైభవం
- కరోనా టైమ్ లో నిత్యం ఆపన్నహస్తం
- సంజీవరెడ్డి అంటే ఒక నాయకత్వం
- చచ్చినా, బతికినా తనది కాంగ్రెస్ పార్టీ





సంజీవరెడ్డి.డెవలప్మెంట్ పనులే కాదు.. సాఫ్ట్ సర్వీసు కూడా చేస్తుంటారు సంజీవరెడ్డి. లాల్సాబ్ గూడెం రోడ్డులో ఉన్న గవర్నమెంటు స్కూల్లో పదో తరగతి పిల్లల స్పెషల్ క్లాసులకోసం స్నాక్స్ అందించారు. అలా.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలను ప్రోత్సహించే పనులు కూడా చేస్తుంటారు. బస్తీలో పోలీస్ స్టేషన్తో రిలేషన్ అంటే తేలిక కాదు. కానీ సంజీవ రెడ్డి చెప్తున్నట్టు.. చాలా స్టేషన్లలో తనకు కో-ఆపరేషన్ ఉంది. వాటర్ ఫిల్టర్లు, పెద్ద వాచులు పెట్టించారు. 12 ఫ్యాన్లు ఇప్పించారు. ఎలక్ట్రిక్ పనులకు రూ.12,000 ఖర్చు చేయించారు. ఇలా.. పోలీసులు కూడా ఎప్పుడంటే అప్పుడు సంజీవరెడ్డి ఫోన్ వస్తే రెస్పాండ్ అవుతారు. పోలీసులతో ఎవరికైనా పని పడితే... అర్ధరాత్రి అయినా ఫోన్ లో పని చేయిస్తానని ధీమాగా చెబుతున్నారు.






డివిజన్లో ఎవరిని అడిగినా కార్పొరేటర్ ఎవరో తెలియదంటారు. రోజూ తమ కళ్ల ముందు కనిపించే.. ఏ పని ఉన్నా చేసిపెట్టే సంజీవరెడ్డి అన్నే మా నాయకుడు అంటారు స్థానికులు. అసలు కార్పొరేటర్ కాకున్నా, ఏ పదవీ లేకున్నా.. ఇన్ని పనులు చేస్తున్నావని ప్రజలంతా సంతోష పడతారని, తనకు థ్యాంక్స్ చెబుతారని సంజీవరెడ్డి అంటారు. తనకేమీ పెద్ద కోరిక లేదంటారు సంజీవ రెడ్డి. తాను చేస్తున్న ప్రజా సేవకు ఎమ్మెల్యే కావాలనేం లేదు. కనీసం కార్పొరేటర్ సీటు వస్తే చాలు అంటారు. కార్పొరేటర్ అయితేనే ప్రజలకు దగ్గరగా సేవ చేయొచ్చు అని తనదైన రీతిలో చెప్తారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా ముందుండే వాడిగా, సంతకాలు చేయించే వాడిగా, డ్రైనేజ్/రోడ్లు తెప్పించే వాడిగా, మెడికల్ కేసుల్లో ఆదుకునే వాడిగా, పార్టీ మారని వాడిగా, 24 గంటలూ ఫోన్లో అందుబాటులో ఉండే వాడిగా, సంజీవరెడ్డికే మా ఓటు అంటున్నారు డివిజన్ ప్రజలు. ఇది ఒక సంజీవరెడ్డి జీవితం మాత్రమే కాదు.. కొన్ని కాలనీల ఆత్మకథ. ఎందుకంటే సంజీవరెడ్డి జీవితమే ప్రజా జీవితం. ఇందులో రాజకీయాలు ఉన్నాయి. అభివృద్ధి ఉంది. సేవ ఉంది. మొత్తానికి సక్సెస్ ఉంది. చివరగా, ఇప్ప టివరకు కాలనీలు, బస్తీలే నా ఇల్లు అనుకొని ధైర్యంగా అందరి సపోర్ట్తో ఇదంతా చేశానని సంజీవరెడ్డి చెప్పారు. ఇప్పుడు మా 125వ డివిజన్ మూడు డివిజన్లుగా మారినై, మూడింట్లో ఏది వచ్చినా నాకు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఫామ్ గ్యారెంటీ. గెలవడం కూడా నాదీ గ్యారెంటీ. అని ధీమా వ్యక్తం చేస్తున్నారు సంజీవరెడ్డి.





అనిల్ కుమార్ కుంట....

సందేశ్ మీడియా...

93933 44405





